batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

12 నవంబర్ 2026
గురువారం

తాజా వార్తల సద్దిమూట

## అవినీతి ఖాకికి జైలు

### లంచం కేసులో డిఎస్పీకి రెండేళ్ల జైలు


ఎసిఐ గా పనిచేస్తున్న సమయం లో లంచం తీసుకున్న కేసులో ప్రస్తుతం డిఎస్పీ గా పని చేసే వ్యక్తి ని 15 సంవత్సరాలకు ఏసీజి కోర్ట్ జైలు శిక్ష విధించింది. 2011 జనవరి 28న నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్

– నిజామాబాద్, బతుకమ్మ

మిగితా..2 లో



- కొర్రీలు పెడుతున్న వ్యాపారులు, దళారులు
- బియ్యం ధరలపై నియంత్రణ విధించడంతో సిండికేట్ మంత్రాంగం
- ధాన్యం కొనుగోళ్ళు జరుపాలని రైతుల డిమాండ్
- రోజురోజుకు పెరుగుతున్న రైతుల ఆందోళనలు




# ధాన్యం కొనుగోళ్లే వివాదం



నిజామాబాద్ జిల్లాలో మిల్లర్లు, వ్యాపారులు, దళారులు సిండికేట్ అయ్యారు. మొన్నటి వరకు ధాన్యంను క్వింటాల్ కు రూ.3500కు కొనుగోలు చేసిన వ్యాపారులు ఇప్పుడు ధాన్యం కొనలేమని చేతులెత్తేశారు. ప్రభుత్వం బియ్యం ధరలపై నియంత్రణ విధించడంతో గోదాములు లేవని, ధర అంతా ఇవ్వలేమన్న కొర్రీలు పెడుతూ వ్యాపారులు, మిల్లర్లు సిండికేట్ అయ్యారు. మొన్నటి వరకు అత్యధిక ధర పలికిన వడ్లను కొనలేమని మిల్లర్లు, దళారులు చేతులెత్తేయడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతుంది.

– నిజామాబాద్, బతుకమ్మ

2

## రవాణా శాఖ సేవలు
# వేగవంతం, పారదర్శకం

### జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్

ప్రజలకు రవాణా శాఖ సేవలను వేగవంతంగా,పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం,ఆదాయ వసూళ్ల మెరుగుదల,రహదారి భద్రత ,సమర్థవంతమైన ఎన్‌ఫోర్స్ మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ రెండు జిల్లాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం నిజామాబాద్ ఉప రవాణా కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును తనిఖీ చేశారు.



అనంతరం నిజామాబాద్,కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా కార్యాలయాల పనితీరు,ప్రజలకు అందిస్తున్న సేవలు, ఆదాయ వసూళ్లు,ఎన్‌ఫోర్స్ మెంట్ కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కౌంటర్ వారీగా, క్లర్క్ వారీగా నిర్వహిస్తున్న లావాదేవీలను పరిశీలించారు. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ రెన్యువల్ విభాగాల పనితీరును సమీక్షించి, ప్రజలకు సేవలందించి చడంలో ఎలాంటి జాప్యం జరగ కుండా చూడాలని సూచించారు.

– నిజామాబాద్ , బతుకమ్మ



## బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్

### ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

గడ్డి లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చిన బైక్ డికొన్నాయి. ఈ ప్రమా దం లో బైక్ పైన ఉన్న ఇద్దరు వ్యక్తులు స్పాట్ డెడ్ అయ్యా రు. ఈ సంఘటన మంగళవారం సా యంత్రం మోపాల్ మండలం కంజ ర్ శివారు లోని బ్రిడ్జి వద్ద జరిగింది.

– మోపాల్, బతుకమ్మ

2 లో

## తెలంగాణలో ఇంటర్ విద్యా విధానానికి స్వస్తి

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీనియర్ సెకండరీ విధానం అమలు
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం

2



2027 -28 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలో ప్రత్యేక ఇంటర్మీ డియట్ విధానానికి స్వస్తి పలికారు.విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

– హైదరాబాద్,బతుకమ్మ

# తెలంగాణలో ఇంటర్ విద్యా విధానానికి స్వస్తి

సీబీఎస్ఈ,ఐసీఎస్ఈ తర హాలో రాష్ట్రంలోనూ 10+2 విద్యా విధానం అమ లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభు త్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇంట ర్మీడియట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయనున్నారు. విద్యా శాఖపై ఎసీఆర్హె చ్ఆర్డీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య,5 నుం చి 8వ తరగతి వరకు సెకండరీ,9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.12వ తరగతి వరకు విద్యార్థులను భాషా,సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. 12వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులో నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు.10వ తరగతి తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు చదువు మానేస్తున్నాం నీ,అం దులో అత్యధికులు బాలికలు, దళి త,గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని అన్నారు. 12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాల యాలు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా తక్కువగా ఉంటోంద న్నారు.దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమలు చేస్తున్నారని, విద్యార్థుల ప్రయో జనాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ,రిటైర్మెంట్ బెనిఫిట్ల కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని,అవసరమైన భవనాలను పూర్తి వసతులతో నిర్మించడానికి కా ర్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాటి కోసం అవసరమైన నిధులు విడుదల చేస్తా మన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూళ్ల నిర్మాణ పురోగతిపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని,నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశిం చారు. ఐటీఐలను ఏటీసీలుగా అప్గ్రేడ్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. పాలిటెక్నిక్ల అప్డేట్కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయా లని ఆదేశించారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్,ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ ను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారు లను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబం ధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని,ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్,యూని వర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు లు కేశవరావు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ,రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి,ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ,విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ సేవలు వేగవంతం, పారదర్శకం



వాహన్, సారథి, సీఎఫ్ఎస్ టీ పోర్టళ్లలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. స్మార్ట్ కార్డుల ప్రింటింగ్, డిస్పాచ్ ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్స్పెక్టర్ వారీగా రెవెన్యూ వసూళ్లను సమీక్షించి, ప్రభుత్వ ఆదాయ లక్ష్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వాహనాలపై ప్రత్యేక ఎన్ఫోర్స్ మెంట్ డ్రైవ్లు నిర్వహించాలని,అధిక లోడుతో నడిచే వాహనాలపై తనిఖీలు ముమ్మరం చేసి,నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కార్యాలయ ప్రాంగణంలో అనధికార వ్యక్తులు, మధ్యవర్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించాలని,కార్యాలయ కార్యకలాపాల్లో పారదర్శకత,క్రమశిక్షణ, జవాబుదారీతనాన్ని పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఇతర అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పచ్చదనం పెంపొందించడం,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ దుర్గ ప్రమీల, డీటీవో రమేష్ రాథోడ్, ఆర్టీవో సంతోష్ కుమార్, కామారెడ్డి ఆర్టీవో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఎంవిఐలు అశ్వంత్ కుమార్, రాహుల్, ప్రదీప్, ఏఎంవిఐ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్గా మారిన మిల్లర్లు



ఏర్గట్ల,బతుకమ్మ:మండల కేంద్రం ఏర్గట్ల లోని తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ మల్లయ్య కు తోర్రి గ్రామ యువ రైతు ఇజాప రవీందర్,బట్టపూర్ ఉపసర్పంచ్ ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ దయానంద్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ప్రతి సీజన్లోనూ నష్టపోతున్నారని,ఈ ఖరీఫ్ సీజన్లో మిల్లర్లు ధర తగ్గించి వరి దాన్యం కొనుగోలు చేస్తున్నందుతో రైతులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు.మిల్లర్లు రైతుల వద్ద నుండి 2900/ నుండి 3300/రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నారు,ఇది ఏంటని రైతులు ప్రశ్నిస్తే మార్కెట్లో ధర ఇంతే ఉంది అని సమాధానం ఇస్తున్నారని రైతులు వాపోతున్నారని వారు తెలిపారు.గత నెల రోజుల క్రితం క్వింటల్ సన్న ధాన్యాన్ని 4000/ నుండి 4500/ వరకు కొనుగోలు చేసిన వ్యాపారులు మిల్లరు,సిండికేట్ గా మారి ఒక్కసారిగా వరి ధాన్యం ధర తగ్గించి కొంటున్నారు. అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాయంగా తమ వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధర చెల్లించలని వారు విజ్ఞప్తి చేశారు.నవంబర్ అక్టోబర్ నెలలో పలు చోట్ల ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రంలు ఏర్పాటు చేసి వదిలేసారని,ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రల వద్ద కాంటలు,హమాలీలు ఎవ్వరు లేరని ఈ విషయాన్ని అలాసుగా తీసుకొని దళారులు తక్కువ ధరలకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతు లకు నష్టం చేస్తున్నారని వారు అన్నారు.అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రం లు ఏర్పాటు చేసి రైతు లకు క్వింటాలుకు 4000/ నుంచి 4500/రూపాల మద్దతు ధర చెల్లించి వరి పంటను కొనుగోలు చేసి రైతు లను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల వివాదం

ఈ నెల 10న రైసుమిల్లుల ముందు రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన చేశారు. మంగళవారం నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని అర్సపల్లి వద్ద రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక రైతులను ఇబ్బందులతో పాటు నష్టం కలిగిస్తున్నారని రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతుంది.
ఎంకి పెళ్లి సుబ్బి సావుకొచ్చిందన్న సామెత నిజమవుతుంది. ఎల్ నినో కారణంగా పంటల దిగుబడి అమాంతం తగ్గిపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమైన విషయం తెల్సిందే. ఈ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లకు యంత్రాంగం సిద్ధం కాకముందే మిల్లర్లు, వ్యాపారులు రైతుల వద్ద ధాన్యం ఎగబడి కొన్నారు. అందుకు కారణం లేకపోలేదు. ఇటీవల బియ్యం ధర కిలోకు వంద రూపాయలు దాటడంతో ప్రభుత్వ కొనుగోళ్లు కేంద్రాలు ప్రారంభంకు ముందే వ్యాపారులు, దళారులు, మిల్లర్లు ధాన్యంకు కొనుగోలు చేశారు. కల్లాలలో ధాన్యం ఆరబెట్టకమేంద పచ్చి ధాన్యాన్ని రూ.3 వేలకు మొదలుకుని రూ.3600 క్వింటాల్ చొప్పున కొనుగోలు చేశారు. దాంతో దిగుబడి తగ్గిందని దిగులు చెందిన రైతులకు పెరిగిన వడ్ల ధర ఆశలు చిగురించాయి. అయితే అవి మాణ్ణాళ్ల ముచ్చటగా మారింది. ఎందుకంటే ప్రభుత్వం బియ్యం ధరను నియంత్రించేందుకు పౌర సరఫరాల శాఖ ద్వారా ధరను నిర్ణయించింది. బీపీటీ, కేఎన్ఎం బియ్యం రకాలు కిలో రూ.66గా, ఆర్ఎంఆర్, తెలంగాణ సోనా రకాలకు రూ.74గా, హెచ్ ఎంటీ, జైశ్రీరాం రకాల బియ్యం కిలోను రూ.79గా నిర్ణయించింది.
నిజామాబాద్ జిల్లాలో ఈ సీజన్ లో రూ.9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అధికారులు అంచనా వేస్తున్నారు.గత నెల రోజులుగా ధాన్యం కొనుగోళ్ళు జోరుగా సాగాయి. అధికార యంత్రాంగం అఫీషియల్ గా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకముందే సగం వరకు ధాన్యం దళారులు, మిల్లర్లు కొనుగోలు చేశారు. ఏకంగా పొరుగు రాష్ట్రాల వారు పచ్చి ధాన్యం కొనుగోలు చేయడంతో ధర అమాంతం పెరిగింది. జిల్లాలో పౌర సరఫరాల శాఖ మిల్లులకు వడ్లను అలాట్ మెంట్ చేయకముందే పరిస్థితి నెలకొంది. జిల్లాలో 270 పైగా రైసుమిల్లులు ఉన్నాయి. అయితే గత సీజన్ వరకు సీఎంఆర్ కోసం ధాన్యం తీసుకుని అప్పగించని 63 మిల్లులు బ్లాక్ లిస్టులో ఉన్నాయి. ఇప్పటికైతే అధికారికంగా కొనుగోలు కేంద్రాలను సొసైటీల ద్వారా, మహిళ సమాఖ్య ద్వారా, మెప్మా ద్వారా కొనుగోలు ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది. రైతులు మాత్రం మొన్నటి వరకు వచ్చిన ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం బియ్యం ధరను నియంత్రించిన వడ్ల ధరను మాత్రం కొనుగోలు పై ప్రకటన చేయడమే తరువాయి. కొనుగోలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# అవినీతి ఖాకికి జైలు

ఎస్ఐ గా పనిచేసిన దారావత్ బాలాజీ చీటింగ్ కేసు నమోదైయిన ఆర్డుల్ కు చెందిన రైతు శ్రీనివాస్ ను అరెస్ట్ చేయకుండా ఉండాలంటే రూ.30 వేలు డిమాండ్ చేసారు.బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా లంచం తీసుకుశీటూదగాఅవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ కేసులో మంగళవారం ఏసీబీ కోర్టు న్యాయమూర్తి మొహమ్మద్ జావీద్ పాషా ప్రస్తుతం మహబూబ్ నగర్ లో డి ఎస్పీ గా పనిచేస్తున్న డి బాలాజీ కి ఒక సెక్షన్ కింద ఏడాది కఠిన కారాగారా శిక్ష, ఐదు వేల జరిమానా విందించారు. మరొక సెక్షన్ లో ఏడాది కఠిన కారాగారా శిక్ష, 5 వేల జరిమానా విందించారు. రెండు శిక్షలు ఏక కాలం లో అనుభవించాలని జరిమానా చెల్లించని యెడల మరో మూడు నెలల సాధారణ జైలు తప్పదు అని ఏసీబీ స్పెషల్ కోర్ట్ జడ్జి తీర్పు చెప్పారు.

# బైక్ను ఢీ కొట్టిన ట్రాక్టర్

నిజామాబాద్ నగరం లోని కోటగల్లి కి చెందిన ఆడెపు మనోజ్ (46), కాముడు కాంత ప్రాంతా నికి చెందిన గోల రాజు (36) అనే ఇద్దరు కులాస్ పూర్ లో విందుకు హాజరు అయ్యారు. తిరుగు ప్రయా ణం లో ద్విచక్ర వాహనంపై కంజ ర వైపు బయలుదేరారు. వారి బైక్ ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యా రు. మనోజ్ మెడికల్ రిప్ గా పని చేస్తుండగా, అతనికి భార్యచ ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. రాజు డ్రైవర్ గా చేసుండగా అతనికి భార్య, ఒక నెల వయసు కలిగిన కొడుకు ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు మోపాల్ పోలీస్ లు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదం లో చనిపోవడం తో కోటగల్లి లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

## హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, బతుకమ్మ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ ల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాల యంలో మంత్రిని కలిసి,ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్నిఅమలు చేసి,జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

# కొండాపూర్ గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

### హామీలను నెరవేర్చిన ఎమ్మెల్యే మేడన్ మోహన్

రాజంపేట్, బతుకమ్మ : రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన సంధ్య బాలరాజులను కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కొండాపూర్ గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనాల ఉత్సవాల నడుమ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. గతంలో మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి,



సంఘ కార్యకలాపాలను సజావుగా కొనసాగించడానికి ప్రత్యేక భవనం లేక మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. మహిళల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే రూ. 10 లక్షలు మంజూరు చేసి మహిళా సంఘ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఇచ్చిన హామీని



నెరవేర్చి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామ మహిళలు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పసుపు ఉత్పత్తి పెరుగాలి రైతులకు లాభం చేకూరాలి

### జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి



నిజామాబాద్, బతుకమ్మ : జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ బోర్డు సమావేశం పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జాతీయ పసుపు బోర్డు కార్యకలాపాలు, పసుపు రైతుల అభివృద్ధి,పసుపు ఉత్పత్తి ఈ మార్కెటింగ్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో బోర్డు కార్యదర్శి భవానీ శ్రీ,బోర్డు సభ్యులు , మూర్తి (ఎన్ ఐఈఆర్ గువాహటి), జితేంద్ర కుమార్ (ఎన్ఎంపీబీ) రవి కుమార్, జిగ్నేష్ క్యాలియా (డిప్యూటీ డైరెక్టర్ ఐటీఆర్ఏ), నీరజ్ గాబా (డైరెక్టర్, ప్లాంటేషన్స్), ధర్మేంద్ర దాస్ (డైరెక్టర్, స్పైసెస్ బోర్డు), బాబూలాల్ మీనా (డైరెక్టర్, డీఏఎస్డీ, కోజికోడ్), హార్టికల్చరల్ కమిషన్ ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్యాలయం ఎదుట బీడీ కార్మికుల ధర్నా

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : శివాజీ బీడీ ఫ్యాక్టరీ కార్మికులకు సమస్యలు పరిష్కరించి వెంటనే బ్రాంచ్ లు తెరిచి బీడీ కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి లేబర్ అధికారులకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి 1500 వందల మందితో కార్మికులు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలైన పని దినాల పెంపుదల .రోజుకు 1000 బీడీలకు .నెలకు 26 రోజులు పని




కల్పించాలని, కార్మికులకు నెలకు 8 రోజులే మాత్రమే పని ఇవ్వడం వలన బీడీ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. యాజమాన్యం పని ఇవ్వని రోజులకు కూలి కట్టి ఇవ్వాలని. 1000 బీడీలకు సరిపోయేంత మంచి తూనికాకు ఇవ్వాలని, బీడీలు చాట్ చేసే పద్ధతి మానుకోవాలని, చాట్ చేసిన బీడీలను కార్మికులకె వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాట్ చేసిన బీడీకు కూలీలు కట్టివ్వాలని, బ్రాంచీలలో గల నాన్ పిఎఫ్ కార్మికులందరికీ పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలని బంద్ ఉన్న బ్రాంచీలను తెరిచి బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రాజేశ్వర్, ఎన్ వెంకటి, ఉపాధ్యక్షులు మల్లేష్, సహాయ కార్యదర్శి దాసరి కిషన్, బీడీ కమిషన్ దారుల యూనియన్ జనరల్ సెక్రెటరీ నరసయ్య, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి, బీడీ కమిషన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షలు



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కిల్ ది క్యాన్సర్ అనే అంశంపై బుధవారం కళాశాల స్థాయి ఎలక్యూషన్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు,ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత, సమయానికి చికిత్స పొందడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఈ పోటీలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని క్యాన్సర్ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు, ఇతర హానికర అలవాట్లకు దూరంగా ఉండటం, క్యాన్సర్‌పై సమాజంలో అవగాహన కల్పించడం వంటి అంశాలపై తమ ప్రసంగాలను వినిపించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులు అనూష, అరుణ, ప్రియదర్శినిలు మొదటి మూడు స్థానాలకు ఎంపికయ్యారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు పంపిణీ చేసిన ఉప సర్పంచ్

మాక్లూర్, బతుకమ్మ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మాక్లూర్ మండలంలోని చిక్లి ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉప సర్పంచ్ సతీష్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన తన సొంత నిధులతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ యూనిఫామ్‌లను బుధవారం పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయుడు రత్నాకర్, సర్పంచ్ భూమన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంపైక్ట్ హెడ్మాస్టర్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్



భూరోల్ల సతీష్ మాట్లాడుతూ?విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందించిన ఉప సర్పంచ్‌కు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భూమన్న నరేష్,?చిన్న రాజన్న లడ్డు, షబ్బీర్ నవీన్ గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పోతంగల్ కమిటీ ఎన్నిక




పోతంగల్, బతుకమ్మ : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పోతంగల్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశపురం రమేష్, మల్లమారి మల్లికార్జున్ లు బోధన్ డివిజన్ అధ్యక్షులు అబ్బయ్య ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పోతంగల్ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గా చందర్, కోశాధికారి గా జగదీష్ లను నియమించారు.

# బ్యాంకులో చోరీకి యత్నించిన ముగ్గురిని పట్టుకొన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది

### నగదురివార్డు సత్కారించిన పోలీస్ కమిషనర్

ఆర్మూర్, బతుకమ్మ:ఆర్మూర్ పోలీస్టేషన్ పరిధిలోని పెర్కిట్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఇండియన్ బ్యాంక్రాంగ్ రూమ్‌లో చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను విధి నిర్వహణలోఉన్న ఆర్మూర్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎస్. నాగరాజు ,ఎన్. అశోక్ ,లు అప్రమత్తతతో,చాకచక్యంగా పట్టుకో న్నారు.మం గళవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్కమిషనర్ సాయి చైతన్య సంబంధిత బ్లూ కోల్ట్స్ సిబ్బంది కి నగదు రివార్డు అందజేసి , వారి విధి నిర్వహణ పట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బ్యాంకు వంటి కీలకమైన ఆర్థిక సంస్థచోరీకి యత్నిస్తున్న నిందితులను సకాలంలో గుర్తించి పట్టుకోవడం ద్వారా పెద్ద నేరంజరగకుండా సమర్థవంతంగా అడ్డుకున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధి నిర్వహణకు



ప్రత్యేకంగాఅభినందించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించినవిధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని , రాత్రి వేళల్లోప్రత్యేక నిఘా కొనసాగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల , కార్యకలాపాలను గుర్తించి తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీసుల అప్రమత్తత , సమయస్ఫూర్తి , విధి పట్ల



అంకితభావం ప్రజల ఆస్తులు , ప్రాణాల రక్షణలోకీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్సిబ్బంది అంకితభావంతో పని చేయాలని , విధి నిర్వహణలోప్రతిభ కనబరిచిన సిబ్బంది ని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈసందర్భంగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి , ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి తదితరులుగలరు.

# సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఈగ ఆశిష్



నిజామాబాద్, బతుకమ్మ : భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) హైదరాబాద్ ప్రాంతీయ సలహా మండలి సభ్యుడిగా ఈగ ఆశిష్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. నిజామాబాద్ నగరానికి చెందిన ఈగ ఆశిష్ గతంలో బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ గా పని చేశారు. సెన్సార్ బోర్డు సలహా మండలి సభ్యుడిగా తన నియామకానికి కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికి కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్ కుల్గామ్‌లో ముగ్గురు జవాన్లపై కాల్పులు



వెబ్ డెస్క్, బతుకమ్మ : జమ్మూ కాశ్మీర్ కుల్గామ్ లో చెక్‌పాయింట్ వద్ద విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లపై బైక్‌పై వచ్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో జవాన్లు గాయపడ్డారు పిటిఐ కథనం ప్రకారం ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు కాగా వారి పరిస్థితి విషమంగా ఉంది. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు. గాయపడిన జవాన్లను వెంటనే అనంతనాగ్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత 47 ఏళ్లలో పూర్తి సంవత్సర కాలంలో సీఆర్పీఎఫ్ జవాన్లలో ఒక్క ప్రాణనష్టం కూడా నమోదు కాకపోవడం ఇదే మొదటిసారి.

## రాష్ట్రస్థాయి కథల పోటీలో జీడి శరణ్యకు తృతీయ బహుమతి




ఎడపల్లి, బతుకమ్మ : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలల సాంస్కృతికోత్సవం పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన 1450 మంది విద్యార్థుల రచనలతో పోటీపడి కథ?విభాగంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని జీడి శరణ్య "ప్రాణం పోసిన రక్తదానం" కథకు తృతీయ బహుమతి సాధించింది. విద్యార్థిలోని రచనా సామర్థ్యాన్ని గుర్తించి, కథారచనలోని మెలకువలను నేర్పుతూ సరైన దిశా నిర్దేశం చేసిన గైడ్ టీచర్ బొడ్డు భరద్వాజ (స్కూల్ అసిస్టెంట్ - తెలుగు) మార్గదర్శకత్వం ఎంతో ప్రశంసనీయమన్నారు. తరగతి గది అక్షర సాధనను రాష్ట్ర స్థాయి వేదికపై సగర్వంగా నిలబెట్టిన భరద్వాజ కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శరణ్యకు, ఆమె తల్లిదండ్రులకు,?ప్రధానోపాధ్యాయులకు, తోడ్పాటునందించిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో శరణ్య మరిన్ని ఉత్తమ రచనలు చేస్తూ గొప్ప రచయిత్రిగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సెన్సార్ బోర్డు సలహా మండలి సభ్యుడిగా రమేష్ ముస్కాల నియామకం



హైదరాబాద్, బతుకమ్మ: భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) హైదరాబాద్ ప్రాంతీయ సలహా మండలి సభ్యుడిగా రమేష్ ముస్కాల నియమితులయ్యారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 2026 నవంబర్ 4న జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్ ప్రకారం ఆయనను ఈ పదవికి నియమించిందన్నారు. ఈ నియామకం మూడు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు అమల్లో ఉంటుందన్నారు. ఈ మేరకు సీబీఎఫ్ సీ?హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గోవిల్కర్ నవంబర్ 9న రమేష్ ముస్కాలకు అధికారిక నియామక సమాచార లేఖను అందజేశారు. గతంలో దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ?సభ్యుడిగా,అఖిల భారత టెక్స్‌టైల్స్ బోర్డు సభ్యుడిగా,తిరుమల తిరుపతి దేవస్థానం సలహా మండలి సభ్యుడిగా రమేష్ ముస్కాల సేవలందించారు. ఈ సందర్భంగా రమేష్ ముస్కాల మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

## అమీర్‌నగర్‌కు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు..

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :కమ్మర్ పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామానికి నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైంది. గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన అభ్యర్థన మేరకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సబ్‌స్టేషన్ మంజూరుకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే గ్రామంలోని రైతులు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు విద్యుత్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం(కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ భుజంగరావు కొనియాడారు. 11 ఏళ్లు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుభాషా కోవిదుడు, ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యా ప్రాముఖ్యతను గుర్తించాలని పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యూఏఈ లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి విజేత



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి కల్పన, శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దుబాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని వేల్పుల విజేత తెలిపారు. బుధవారం ఆమే ఓ ప్రకటన విడుదల చేశారు.యూఏఈ దేశంలో ఉద్యోగ అవకాశాల కోసం టామ్ కామ్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉచిత విమాన టికెట్, వసతి, భోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. 22 సంవత్సరాల నుంచి 42 సంవత్సరాల వయసు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జనరల్ హెల్పర్స్ కు 27,080/- వడ్రంగి 34,830/-, స్టీల్ ఫిక్సర్లు 34,830/-, మేస్త్రి లకు 34,830/- రూపాయల వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ 08035524946, లేదా 98489 13160, నంబర్లను గాని, నగరంలోని శివాజీ నగర్ ఐటిఐ క్యాంపస్ లో గల జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చున్నారు.

## ఉద్యోగుల హెల్త్ స్కీంను పటిష్టంగా అమలు చేయాలి

### టీఎన్జీవో అధ్యక్షులు నాశెట్టి సుమన్




నిజామాబాద్, బతుకమ్మ : ప్రభుత్వంతో తరచుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారుల అలసత్వంతో నూతన హెల్త్ స్కీమ్ పటిష్టంగా అమలు కాలేకపోతున్నదని, దీన్ని సమన్వయం చేసుకొని ఉద్యోగులకు కొత్త హెల్త్ విధానాన్ని సమర్థవంతంగా అమలుకు కృషి చేయాలని నిజామాబాద్ టీఎన్జీవో అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు.బుధవారం టివిఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టివిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్, టీవిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన ఏర్పాటుచేసిన టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ హాజరై ఎజెండా అంశాలపై మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2 డిఏలు విడుదల చేసేందుకు కృషిచేసిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఉద్యమ పటిమతో ఉద్యోగులకు రావాల్సిన పీఆర్ సీ, పెండింగ్ డీఏలు, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని?ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పటిష్టంగా అమలు చేయుటకు ఆశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్నితొలగించి,?పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల శ్రేయస్సుకోసం టీఎన్జీవో కేంద్ర సంఘం తీసుకోబోతున్న ప్రతి నిర్ణయానికి నిజామాబాద్ జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతును ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాందేవ్ వాడ ఎస్సీ హాస్టల్ లో ఎం ఎస్ ఎఫ్ కమిటీ నియామకం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల ఎస్సీహాస్టల్ మాదిగ విద్యార్థి ఫెడరేషన్ నూతనకార్యవర్గం ను ఎన్నుకున్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ అర్బన్ అధికార ప్రతినిధి మేకల రాజేందర్ మాదిగ సమన్వయం చేసి, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఆర్పీఎస్జిల్లా నాయకులు సరికేల పోశెట్టి మాదిగ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ" పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ విద్యార్థుల సమావేశంనిర్వహించడం జరిగిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ పేరుకేమాదిగ కులానికి చెందిన వారని కానీ ఆయన పోరాటాలు సబ్బండ కులాల కోసం చేశారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం, పేద వర్గాలకు పెన్షన్ల కోసం, రేషన్ కోటాబియ్యం పెంపు కోసం పోరాటాలు చేయడం జరిగిందని వివరించడం జరిగింది. ఇవన్నీ పేదవర్గాల కోసం చేసిన పోరాటాలు అని వాటి ఫలితాలు కూడా సాధించామని, ఇప్పుడు ఆ ఫలితాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద అగ్రకుల సమాజం అనుభవిస్తున్నాయని తెలియజేయడం జరిగింది. ఎంఎస్ఎన్అధ్యక్షుడిగా శివ కుమార్, ఉపాధ్యక్షులుగా అవినాష్, ప్రధాన కార్యదర్శిగా మనోజ్,కార్యదర్శులుగా గణేష్, దీపక్,కోశాధికారిగా మణితేజ, కార్యవర్గ సభ్యులు గా వరుణ్, మణిదీప్ లను ఎన్నుకున్నారు.



## రక్త దానం ఇంకొక్కరికి ప్రదానం

### రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంజీవరెడ్డి.



పిట్లం. బతుకమ్మ.:ఒకరి రక్తదానం ఇంకొకరికి ప్రాణదానంగా ఉంటుందని కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి అన్నారు. పిట్లం పాఠశాల ఆవరణలో బుధవారం నాడు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పాల్గొని అని మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం కావలసిన వారికి ఇలాంటి శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ల సొసైటీ తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు మరియు పిట్లం ఎస్సై ఆంజనేయులు పాల్గొని విద్యార్థి దశ నుంచే రక్తదానం విషయంలో అవగాహన కల్పించుకోవాలని ఆయన బ్లూఫిలిమ్స్ పాఠశాల విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా అకాల మరణం చెందిన వారి అవయవ దానాలు సైతం ఎందరినో కాపాడతాయని అలాంటి సేవా దృక్పథం ఇప్పటినుంచి అలవర్చుకుని దానికి అనుగుణంగా విద్యార్థులు మెలగాలన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, పిట్లం మండల విద్యాధికారి దేవి సింగ్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, కిషన్, మరగలవేణు. రజిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

### భూముల రీసర్వే ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### ఈ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలి

### అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టీకరణ







హైదరాబాద్, బతుకమ్మ : రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తప్పిదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా, నాణ్యతతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించా మని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని మంత్రి గుర్తు చేశారు.రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని, రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిం చేలా నివేదికలు ఉండాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతం గా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి మండలంలో రీసర్వే కోసం రెండు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీసర్వే పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే దప్పు చాటింపు తదితర పద్ధతుల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు.ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియ జేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని అన్నారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకో వాలని తెలిపారు.సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవ కలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో తొలి విడతగా నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. రీసర్వే ను మరింత వేగవంతంగా జరిపించేందుకు వీలుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రోవర్లను ఎక్కువ సంఖ్యలో సమకూర్చుకునేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వీయ, డీఆర్ఓ గీత, ఆర్డీఓ లు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ప్రాంతాలలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

### ఫ్లాట్ల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : రాష్ట్రంలోని నగర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ‘ లిఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టి, అందుబాటు ధరల్లో ఫ్లాట్ల కేటాయింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలోని నిజామాబాద్ సహా గ్రేటర్ వరంగల్, హనుమకొండ, నల్గొండ, మహబూబ్ నగర్ మొత్తం ఐదు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలు జరిపి, అర్హులైన వారికి ఫ్లాట్లు కేటాయించా లని నిర్ణయించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నాగారం ప్రాంతంలో గల ఆర్‌జీకే కాలనీలో ఇందిరమ్మ టవర్ నిర్మాణం జరిపి 480 ఫ్లాట్ల కేటాయింపు కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందన్నారు.

ఫ్లాట్ విస్తీర్ణం, ధర, ప్రభుత్వ రాయితీ వివరాలు

ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులుగా నిర్ణయించారని, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందించనుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి, ఒక్కో ఫ్లాట్‌కు లబ్ధిదారుడు తన వాటా రూపంలో రూ. 3.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తాత్కాలికంగా నిర్ణయించారని తెలిపారు.

దరఖాస్తు రుసుము, ఈఎండీ

వివరాలు ఒక్కో దరఖాస్తుకు రూ. 100 (తిరిగి చెల్లించబడదు) రుసుము ఉంటుందని, ఈఎండీ / టోకెన్ అడ్వాన్స్ కింద రూ. 10,000 చెల్లించాలని అన్నారు. ఫ్లాట్ కేటాయింపు జరగని వారికి ఈఎండీ తిరిగి వాపసు చేస్తారని తెలిపారు. ఫ్లాట్ కేటాయింపు జరిగిన వారికి ఈ మొత్తాన్ని లబ్ధిదారుడి వాటాలో సర్దుబాటు చేస్తారని అన్నారు.

అర్హత నిబంధనలు

దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడా సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షలకు మించకూడదని, ఫ్లాట్‌ను 10 సంవత్సరాల పాటు విక్రయించడం లేదా అద్దెకు ఇవ్వడం అనుమతించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే బ్యాంకు మార్ట్ గేజ్‌కు అనుమతి ఉంటుందని సూచించారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు, ఒకే ఫ్లాట్‌కు మాత్రమే అవకాశం కల్పిస్తారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే వారు మాత్రమే ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులను కలెక్టర్ పేర్కొన్నారు.

చెల్లింపుల విధానం

ఫ్లాట్ కోసం ఎంపిక అయిన లబ్ధిదారులు తమ వాటా మొత్తాన్ని విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక కేటాయింపు సమయంలో రూ. 1 లక్ష, ఆర్సీసీ నిర్మాణం పూర్తయినప్పుడు రూ. 1 లక్ష, ఫినిషింగ్ దశలో రూ. 1 లక్ష, నిర్మాణం పూర్తయి ఫ్లాట్ అప్పగించే సమయంలో -- మిగిలిన మొత్తం వాటాను చెల్లించాలని అన్నారు.

ఎంపిక ప్రక్రియ

అర్హులైన దరఖాస్తుదారు లను గుర్తించేందుకు ముందుగా ఐడీ వెరిఫికేషన్ నిర్వహిస్తారని, అనంతరం లాటరీ విధానం ద్వారా ఫ్లాట్లు కేటాయించి, ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని కలెక్టర్ వివరించారు.

దరఖాస్తు విధానం, చివరి తేదీ

అర్హులైన అభ్యర్థులు సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు డిసెంబర్ 05 చివరి తేదీ (05-12-2026) అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 ను సంప్రదించవచ్చని సూచించారు. అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

## పాము కాటు బాధితుడికి యువత ఆర్థిక సహాయం..



ఇందల్వాయి ,బతుకమ్మ :ఇందల్వాయి మండల పరిధిలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన గుజ్జరి శ్రీకాంత్ (36) అనే యువకుడికి గత 15 రోజుల క్రితం పెంజర పాము కాటు వేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడిని గ్రామానికి చెందిన యువకులు అదేరోజు అర్ధరాత్రి నిజాంబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా సుమారుగా పాము కాటుకు గురి అయిన శ్రీకాంత్ ఆర్థిక స్తోమతకు మించి ఆసుపత్రి ఖర్చులు వేయగా అదే గ్రామానికి చెందిన యువతరం యూత్ సభ్యులు ముందుకు వచ్చి యువతరం యూత్ సంఘం నుండి 10000 రూపాయలను పాముకాటు వ్యక్తి కుటుంబానికి బుధవారం అందించారు, అధ్యక్షులు పాశం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జగ్గ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు, అదేవిధంగా సోషల్ మీడియాలో బాధిత కుటుంబ సభ్యుల కోసం విరాళాలు సేకరించడానికి సైతం యువతరం యూత్ సభ్యులు ముందుకు రాగా భారీగా స్పందన వస్తుందని ప్రధాన కార్యదర్శి జెగ్గ ప్రవీణ్ అధ్యక్షులు పాశం ప్రవీణ్ వెల్లడించారు, పింజర పాము కాటు వేయడంతో కాలు పూర్తిగా విషపూరితంగా మారి కాలు పనిచేయడం లేదని గ్రామానికి చెందిన కొందరు తెలిపారు, విరాళాలు అందించేవారు నేరుగా ఫోన్ పే ద్వారా గాని పేటియం ద్వారా గాని, గూగుల్ పే ద్వారా గాని ఆర్థిక సహాయం అందించాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు, ఈ కార్యక్రమంలో కుల సంఘానికి చెందిన పెద్దమనుషులు తుమ్మల సత్యం, తుప్పు సాయి బాబా, కమ్మరి నడిపి పెద్ద గంగారం, ఎరుకల దేవా, కమ్మరి శివకుమార్, జగ్గ గంగా సాయిలు (బొండం), కరకల నడిపి సాయిలు, మద్దెల గంగా రాజం, ఉండ్రుగు గంగారాం, తదితరులు పాల్గొన్నారు

## హన్మంత్ షిండే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు



మద్నూర్, బతుకమ్మ : జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డోంగ్లీ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలోని మొగ,సోనాల,వాడి,లింబూర్ర దితర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్,బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం పై విశ్వాసంతో బీఆర్ఎస్ లో చేరారు. వారిదరికీ హన్మంత్ షిండే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాద రంగా హాన్మించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని??ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ లోకి చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

### నందిపేట్ మండలం కుద్వాన్పూర్

## ఎస్సీ హాస్టల్లోవిద్యార్థుల అదృశ్యం





నందిపేట్ బతుకమ్మ,

నందిపేట్ మండల కేంద్రం లోని కుద్వాన్పూర్ గ్రామ ఎస్సి హాస్టల్ లో 8వ తరగతి 9వ తరగతి చదువుతున్నవిద్యార్థులు దీపావళి సెలవులకు అని ఇంటికి వెళ్లి మంగళవారం సాయంత్రం తిరిగి హాస్టల్ కు వారి తల్లి తండ్రులు ఆంధ్రనగర్ వేరే అతనిని లిఫ్ట్ అడిగి బైక్ పై ,పంపినారు బుధవారం రోజున పిల్లలు హాస్టల్ కి ఇంకా ఎందుకు రాలేదు అని హాస్టల్ వార్డెన్ ఫోన్ చేయడంతో వారిపిల్లలు హాస్టల్ కు చేరుకోలేదు అనిగుర్తించిన వారి తల్లిదండ్రులు ఎక్కడ వెతికిన పిల్లలు దొరకకపోవడంతోనందిపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని ధర్యాప్ట్ ప్రారంభించినట్లు ఎస్సై కే వినయ్ పేర్కొన్నారు

# తీర్మన్ పల్లి లో గ్రామసభ సక్సెస్



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సర్వసభ్య సమావేశం విజయవంతంగా ముగిసింది, గ్రామంలోని ప్రధాన సమస్యలను ప్రజలు వివరించగా పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు చేసి ఏకగ్రీవ తీర్మానాలుగా మల్చినట్లు సర్పంచ్ చింతల కిషన్ వెల్లడించారు, ప్రత్యేక అధికారి సమక్షంలో సర్వసభ్య సమావేశాలు నిర్వహించగా గ్రామస్తులు, వాడు సభ్యులు పాల్గొన్నారు, గ్రామంలోని ప్రధాన సమస్యలను సర్పంచ్ చింతల కిషన్ దృష్టికి ప్రజలు తీసుకెళ్లగా ఆయన సారుకూలంగా స్పందించారు, ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన అడుగుజాడల్లో గ్రామ అభివృద్ధి నిర్వహిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాలతోనే మండలంలోని అతి చిన్న గ్రామమైన తీర్మాన్ పల్లి నేడు అభివృద్ధి చెందే గ్రామాలలో ఉందని గుర్తు చేశారు, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాలని పేర్కొన్నారు, గ్రామంలో ఎలాంటి మౌలిక వసతులు కరువైన సర్పంచ్ లేదా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు, కార్యక్రమంలో గ్రామానికి చెందిన వార్డు సభ్యులతో పాటు ఉపసర్పంచ్ జరుగు రవి, మాజీ ఎంపీటీసీ చింతల దాసు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధర్పల్లి ప్రభాకర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇమ్మడి సాయిలు, సంతోష్, సాయిబాబా, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, పట్టే పురం శంకర్, బరివెత్తుల రాజా నర్సు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెంపు..

**- సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్...**



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెంపొందించుకోవచ్చని రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రూర్ గ్రామంలో సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నినాదంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని తీసుకు వచ్చిందన్నారు. వర్షపు నీటిని వృథా కానివ్వకుండా భూమిలో ఇంకేలా చేయడంతో పాటు భూగర్భ జలాలను సంరక్షించడం, భవిష్యత్‌లో నీటి కొరతను నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు, మండల పంచాయతీ అధికారి అరవింద్, ఏపీఓ రాజేశ్వర్, సూపరెంట్ హరి ప్రసాద్, పంచాయతి కార్యదర్శి ప్రేమ్ దాస్, గ్రామ వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను వేధించిన వ్యక్తి అరెస్ట్

**పెళ్లి చేసుకోవాలని కొంతకాలంగా వేధింపులు..**

**నిందితుడికి రిమాండ్**

బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ గ్రామంలో ఓ మహిళను పెళ్లి చేసుకోవాలని గత కొన్ని రోజులుగా వేధిస్తున్న రియాజ్ అనే వ్యక్తిని బుధవారం బాల్కొండ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని ఆర్మూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో నిజామాబాద్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ మాట్లాడుతూ.. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, చులకనగా మాట్లాడినా, వేధింపులకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలకు పూర్తి రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని తెలిపారు. మహిళలను వేధించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్‌పై ఆరోపణలు అవాస్తవం..

**రెండోసారి చైర్మన్ కాకూడదనే ఉద్దేశంతో కొందరి కుట్ర..**

**సొసైటీ కార్యాలయం ముందు విలేకరుల సమావేశం నిర్వహించిన రైతులు**

నందిపేట్ బతుకమ్మ.నందిపేట్ మండలం అయిలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్‌పై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను రైతులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సొసైటీ కార్యాలయం ముందు రైతులు విలేకరుల సమావేశం నిర్వహించి చైర్మన్‌కు మద్దతుగా మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మీసాల సుదర్శన్ రెండోసారి సొసైటీ చైర్మన్ కాకూడదనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సుదర్శన్ గతంలో పలు పదవులు చేపట్టినప్పటికీ ఆయనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. రూ.1.26 కోట్లతో 2 వేల మెట్రిక్ టన్నుల



సామర్థ్యంతో నూతన గోదాం నిర్మాణం....

మీసాల సుదర్శన్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే సొసైటీ అభివృద్ధిలో భాగంగా రూ. 1 కోటి 26 లక్షల వ్యయంతో 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నూతన గోదాం నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయించారని రైతులు తెలిపారు. మీసాల సుదర్శన్ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత నూతనంగా గోదాము ను నిర్మించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ గోదాం ద్వారా సొసైటీకి నెలకు సుమారు రూ.లక్ష అద్దె ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారని, తద్వారా సొసైటీకి శాశ్వత ఆదాయ వనరు ఏర్పడిందని రైతులు వివరించారు.

**రైతుల కోసం ఐదు ఎకరాల స్థలం సిద్ధం....**

గ్రామాల్లో వరి ధాన్యం ఆరబెట్టుకోవడానికి స్థలం లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి ఐదు ఎకరాల స్థలాన్ని చదును చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిన మీసాల సుదర్శన్‌పై వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రైతులు అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయవద్దని, సొసైటీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఆలోచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# తాగునీటి మోటార్లకు కెపాసిటర్ల ఏర్పాటు

**(ఎల్,నీ,ఓ,ప్రభావం నేపథ్యంలో త్రాగునీటి సరాపరకు ముందస్తు చర్యలు)**

ఏర్గట్ల,బతుకమ్మ: మండలం నాగేంద్రనగర్ గ్రామపంచాయతీ పరిధిలో రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఎండల తీవ్రత, వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ సందే రంజిత్ ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలోని తాగునీటి ట్యాంకులు,ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ .( ఓ,ఎస్,ఆర్) ట్యాంకులకు నీటిని సరఫరా చేసే ప్రతి మోటారుకు అవసరమైన కెపాసిటర్లను బిగించడం జరిగింది.మోటార్లు సక్రమంగా పనిచేయడానికి,స్టార్టింగ్ సమయంలో అవసరమైన విద్యుత్ సామర్థ్యాన్ని అందించడానికి కెపాసిటర్లు ఉపయోగపడతాయి.వీటి ఏర్పాటు ద్వారా మోటార్ల పనితీరును మెరుగుపరచడంతో పాటు తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది.వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తు నిర్వహణ చర్యలు చేపడుతున్నాము. ముఖ్యంగా వేసవికాలంలో నీటి అవసరాలు పెరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మోటార్లు,నీటి ట్యాంకులు, పైపులైన్ల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడతామని అన్నారు.ప్రజలకు తాగునీరు అందించడం కేవలం బాధ్యత మాత్రమే కాదు, అది మా మొదటి



ప్రాధాన్యత.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తూ, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందే రంజిత్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ నూతన ఆలయనికి భూమి పూజ



నందిపేట్ బతుకమ్మ.నందిపేట్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.గ్రామంలో భక్తి భావం, ఐక్యత ఇలానే కొనసాగాలని, స్వామివారి కృపతో సిద్ధాపూర్ గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం ఎల్లవేళల ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్న జీవన్ రెడ్డి

**కేటీఆర్‌కు ఆర్మూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం**

ఆర్మూర్, బతుకమ్మ :నిర్మల్ లో తలపెట్టిన రైతు గర్జన సభలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. నిర్మల్ రైతు గర్జన సభకు వెళ్తూ మార్గమధ్యంలో గల ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆర్మూర్ నియోజకవర్గం నలుమూలలతో పాటు పట్టణం నుంచి పెద్ద ఎత్తున కదిలిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు జీవన్ రెడ్డి పిలుపు మేరకు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు. కాసేపటికే కేటీఆర్ వాహనశ్రేణి ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, వచ్చేది కేసీఆర్ రాజ్యమే అని దిక్కుల్లు పిక్కటిల్లేలా నినదించారు. గులాబీ సైన్యం కోలాహలం మధ్య కేటీఆర్ తన కారు దిగి పార్టీ నేతలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఆర్మూర్ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు పూలమాలలు, బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. జీవన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు కేటీఆర్ ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పలువురు గులాబీ నేతలను, కార్యకర్తలను కేటీఆర్ కు పరిచయం చేశారు. కేటీఆర్ తో సెల్ఫీలు దిగేందుకు పార్టీ నేతలు ఎగబడ్డారు. అనంతరం కేటీఆర్ జీవన్ రెడ్డి తో కలిసి పార్టీ నాయకులు, శ్రేణులకు అభివాదం చేస్తూ ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద నుంచి బయలుదేరి నిర్మల్ వెళ్లారు.




# కల్లడిలో తాగునీటి సరఫరాపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన





ఆలూరు, బతుకమ్మ : ఆలూర్ మండలం కల్లడి గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవస్థపై సంబంధిత శాఖల అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని నీటి ట్యాంకులను పరిశీలించడంతో పాటు, నీటి సరఫరాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, నీటి నిల్వలు, సరఫరా విధానం, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు సేకరించారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుని నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులతో చర్చించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి వృథాను అరికట్టడం, ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం, శాశ్వత పరిష్కార మార్గాలపై సమాలోచనలు జరిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగోల్ల సుస్మిత ప్రళయ్ తేజ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన తాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,క్వాలిటీ చెకింగ్ డీఈ ప్రవీణ్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ అనిల్, మిషన్ భగీరథ ఏఈ పవన్ చంద్ర, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన మహిళా మోర్చా నాయకులు



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిని మహిళా మోర్చా కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ రాథోడ్ సునీత, జిల్లా ఇన్‌చార్జి వైశాలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జిల్లాలో మహిళా మోర్చా బలోపేతం, మండల స్థాయిలో మహిళా మోర్చా కమిటీల ఏర్పాటు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. పార్టీలో మహిళా మోర్చాకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి మహిళలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంపై చర్చించినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో మానాల మోహన్ రెడ్డి



బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ నియోజకవర్గం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో నూతన ఇందిరామ్మా ఇంటి గృహ ప్రవేశానికి మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సారిక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, బాల్కొండ మండల అధ్యక్షులు ప్రవీణ్,మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఉదయ్ రవి , ఇనుస్ ఇమ్రాన్, సర్పంచ్ రాజు, శ్రీను,రాజు,రియాజ్, గంగామల్లు,బద్రి ,పవన్,శ్రీను,శేషు, ప్రసాద్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్‌లో సునీల్ రెడ్డి సహకారంతో

# ఐమాక్స్ లైట్స్ మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన యాదవ సంఘ సభ్యులు వడ్డెర కాలనీవాసులు





ఏర్గట్ల,బతుకమ్మ: తాళ్ల రాంపూర్ గ్రామంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో మల్లన్న గుడి,వడ్డెర కాలనీ వద్ద 2 రెండు ఐమాక్స్ లైట్స్ మంజూరు చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా యాదవ సంఘ సభ్యులు, వడ్డెర కాలనీ వాసులు ముత్యాల సునీల్ రెడ్డి కి తాళ్లా రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆడెం గంగ ప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, తాళ్లరాంపూర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు వడ్ల సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బగీర్థిపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాల ఏర్పాటు

### పారంభిన బిక్కనూరు ఎస్సై అనిల్ కుమార్

బిక్కనూరు, బతుకమ్మ : బిక్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బగీర్థిపల్లి గ్రామంలో గ్రామ ప్రజల భద్రత, నేరాల నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ఎస్సై అనిల్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశాలు, ప్రధాన రహదారులు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.వీటి ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, నేరాలను గుర్తించడంతో పాటు, నేరాల దర్యాప్తులో కూడా సీసీ కెమెరాల ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడు తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన బగీర్థిపల్లి గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు మరియు సంబంధిత ప్రతినిధులకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఎక్సైజ్ ఎస్సైలు..!



హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబాద్ అబిడ్స్ పోలీస్ స్టేషన్ కు భారీ సంఖ్యలో ఎక్సైజ్ ఎస్సైలు చేరుకున్నారు. తమపై లేనిపోని ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 270 ఎస్సైలు యుగేందర్ గౌడ్ అనే వ్యక్తిపై ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తమపై చేసిన అసత్య ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ?హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 7న బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ 2020 బ్యాచ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లపై తప్పుడు ఆరోపణలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ శిక్షణా కాలాన్ని చట్ట విరుద్ధంగా కుదించారని, కమిషనర్ ఒక్కో ఎస్సై నుండి రూ. 30,000 వసూలు చేశారని యుగంధర్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు తమను మనోవేదనకు గురిచేసాయని, ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవమని స్పష్టం చేశారు. ఆధారరహితంగా చేసిన ఈ ఆరోపణల వల్ల కమిషనర్, ప్రభుత్వం, 2020 బ్యాచ్ ఎస్సైల ప్రతిష్టకు భంగం కలిగిందని, దురుద్దేశంతో కూడిన విమర్శలు చేశారన్నారు.

# నాపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపండి

### డీజీపీకి వీసీ జానయ్య లేఖ.



హైదరాబాద్, బతుకమ్మ : తనపై ఓ మహిళా ఫ్యాకల్టీ చేసిన ఆరోపణల వెనుక ఉన్న కుట్ర కోణాన్ని వెలికితీసి,నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పీజేటీఎస్ ఏయూ ?వీసీ ప్రొఫెసర్ అల్లాస్ జానయ్య డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరారు.వాట్సాప్ చాట్‌లు, కాల్ హిస్టరీ వంటి ఆధారాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడ తాయని లేఖలో పేర్కొన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయ బదిలీల విధానంలో భాగంగా 2026 సెప్టెంబర్ 11న మహిళా ఫ్యాకల్టీని నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి బదిలీ చేసినట్లు వివరించారు. బదిలీపై అసంతృప్తితోనే తనపై కక్షసాధింపు చర్యలకు దిగారని జానయ్య ఆరోపించారు. జనవరి నుంచి జూన్ మధ్య వేధింపులు జరిగినట్లు చెబుతున్న ఫ్యాకల్టీ నవంబర్ 7న ప్రెస్‌మీట్ నిర్వహించి ఆరోపణలు చేయడం వెనుక ఉద్దేశాలపై ప్రశ్నలు లేవనెత్తారు.